అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 26 నవంబర్ 2022 పేజీలు : 04

# ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ

## - గెలుపోటములు సమానంగా స్వీకరించాలి..!

జ్యోతిని వెలిగిస్తున్న ఎంఎల్ఎ,జడ్‌పిచైర్మెన్

సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**ఆత్మకూరు నవంబర్ 25 ప్రభాతవార్త**

క్రిస్‌మస్ పర్వదిన సందర్భంగా ఆత్మకూరు మండలం పరిధిలోని పి.యాలేరు గ్రామంలో అంథోనిరెడ్డి, శ్రీలతరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో దాదాపు నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రికెట్ పోటీలను శుక్రవారం రాప్తాడు నియోజవర్గ ఎంఎల్ఏ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్‌పి ఛైర్మెన్ బోయ గిరిజమ్మ ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంఎల్ఎ ప్రకాష్‌రెడ్డి,జడ్‌పి చైర్మెన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ పి.యాలేరు గ్రామం పురాతమైనదని, గ్రామంలో పురాతమైన దేవాలయాలతో పాటు బ్రిటీష్ కాలంలో నిర్మించిన పురాతమైన క్యాథిలిక్ చర్చి ఉన్నాయని గుర్తుచేశారు.గ్రామీణ ప్రాంతాల్లో నెలరోజుల పాటు క్రీడాపోటీలు నిర్వహించడం ఇదే ప్రథమని, ఇలాంటి పోటీలు వల్ల గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి అవకా శాన్ని కల్పించిన నిర్వాహకులైన యన్నం అంథోనిరెడ్డి, శ్రీలతరెడ్డి దంపతులకు అభినందనలు తెలియజేశారు.గ్రామంలో చక్కటి వాతావరణం, విశాలమైన మైదానంలో దాదాపు ఉన్నత ప్రమాణాలతో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం సంతోషకరం,గెలుపు,ఓటములు సమానంగా తీసుకోవాలని,క్రీడా సూ ్పర్తితో ప్రతి ఒక్కరు పాల్గొన్నాలన్నారు.ఈ పోటీలల్లో పాల్గొంటున్న క్రీడాకారులందురూ గెలుపోటము లతో సంబంధం లేకుండా క్రీడా స్పూర్తిని ప్రదర్శించి పోటీలను విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న యువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్దటానికి కృషిచేస్తున్న అంథోనిరెడ్డి దంపతుల సేవను గ్రామస్థులు కొనియాడారు.క్రికెట్ పోటీలు ప్రారంభమునకుముందు ఎంఎల్ఎ ప్రకాష్‌రెడ్డి, జడ్‌పి చైర్మెన్ బోయ గిరిజమ్మ, అంథోనిరెడ్డి, శ్రీలతరెడ్డి పావురా లును ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. ప్రారంభ పోటీ బెంగళూరు,గాలివీడు మధ్య జరిగినది.అందులో టాస్‌గెలిసి బెంగళూరు జట్టు బ్యాటింగ్‌చేయగా 181పరుగులు చేయగా, గాలివీడు జట్టు బెంగుళూరు బౌలంగ్ దాటికి 106 పరుగులకే అల్‌ఔట్ అయినది.మధ్యాహ్నం ఎస్ఎస్‌బియన్ కాలేజ్,పెనకచెర్ల డ్యాం జట్లు మధ్య మ్యాచ్ జరిగినది.మెదట ఎస్ఎస్‌బియన్ జట్టు 101 పరుగులు చేయగా, పెన కచెర్లడ్యాం జట్టు 105 పరుగులు చేసి విజయం సాధించినది.ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసేషన్ సభ్యులు పి.ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ ఆరోగ్యం ెండ్డి,యంపిపి హేమలత,వైస్ ఎంపిపి నీలిమ, క్రికెట్‌పోటీలు నిర్వాహులు వైఎస్ ఆర్‌పార్టీ నాయకులు అంథోనిరెడ్డి, శ్రీలత,ప్రకాష్‌రెడ్డి,ఫణిరెడ్డి,అతికిరెడ్డి ,బాలపోతన్న,వానుదేవరెడ్డి , లక్ష్మినారాయణరెడ్డి,గ్రామప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

# వైసిపి నేతల కను సన్నల్లోనే కర్నాటక కల్తీ డీజల్ దందా

**- ప్రభుత్వ విప్ కాపును తొలగించి సీయం చిత్త శుద్ధి చాటుకోవాలి**
**- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు**

రికార్డులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి కాలవ

**రాయదుర్గం, నవంబర్ 25 ప్రభాతవార్త**

వైసీపీ నాయకుల కను సన్నల్లో కర్నాటక నుంచి పెద్ద ఎత్తున అక్రమ, కల్తీ డిజల్ రాయలసీమలోని ఆర్టీసీ డిపోలకు చేరుతోందని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. శుక్రవారం ఆయన రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని బొమ్మణహాల్ మండలం టిడిపి నాయకులతో కలిసి కర్నాటక సరిహద్దులో ఉన్న కల్లుదేవనహల్లి ఫెట్రోల్ బంకును తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. రికార్డులను పరిశీలించి సిబ్బందిని అడిగి వాస్తవాలు తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. వైసీపీ నాయకులు కొంత మంది అధికారుల సహకారంతో సరిహద్దులోని పెట్రోలు బంకుల పేరుతో పత్రాలు సృష్టించి ఆర్టీసీ డిపోలకు అక్రమంగా కల్తీ డిజిల్ సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కల్లు దేవనహల్లి వెంకటసాయి ఫిల్లింగ్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తే, రాయదుర్గం ఆర్టీసీ డిపోకి డిజల్ సరఫరా చేసినట్లు వాటిలో ఎక్కడా లేదన్నారు. అంటే వేరే చోటి మిగతా 4 లో

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలువ

# హక్కులు, చట్టాలపై స్త్రీలకు అవగాహన అవసరం

## - జిల్లా కలెక్టర్‌బసంత్‌కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తున్న ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

**పుట్టపర్తి, నవంబర్ 25, ప్రభాతవార్త**

స్త్రీల యొక్క హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్, ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌లు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ శాఖ మరియు డిఆర్‌డిఎ సంయుక్తంగా ప్రపంచ మానవహక్కుల దినోత్సవం నిర్వహించుకునే సందర్భంలో ముందస్తు కార్యక్రమంగా "ప్రపంచ స్త్రీలపై జరిగే హింస వ్యతిరేక వారోత్సవాల" కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని జెండా ఊపి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో కలెక్టర్, ఎస్‌పిలు మాట్లాడుతూ, స్త్రీలపై జరుగుతున్న హింసలకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇటువంటి వాటిపై నమోదు అవుతున్న కేసులు, శిక్షలు గురించి మహిళలకు వివరించారు. నవీన ప్రపంచంలో స్త్రీలు అనేక హింసలకు గురవుతున్నారని, నేటికీ కూడా చట్టాలపై సరైన అవగాహన లేని కారణంగా గృహ హింసకు గురౌతున్నారన్నారు. ప్రభుత్వం కల్పించిన హక్కులను ప్రతి స్త్రీ కలిగి ఉండాలని, భౌతిక హింసలు, భౌతిక దాడులు నేటికి దేశంలో 29 శాతం మంది వాటికి గురవుతున్నారన్నారు. 18 నుండి 34 సంవత్సరాల లోపు స్త్రీలే ఎక్కువ శాతం గురవుతున్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదిక తెలియజేస్తున్నదన్నారు. ఈ హింసల నుండి విముక్తి పొందడానికి పోలీసుల సహకారం ఎళ్ళవేళలా ఉంటుందన్నారు. ఈ సందర్భగా జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, సహాయ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణయ్య, ఎంపిడిఓ, ఎంపిపి రమణారెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, ఎంపిడిఓ అశోక్‌కుమార్ రెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, నోడల్ ఆఫీసర్ గాయత్రి, ఐసిడిఎస్ శాఖ పర్యవేక్షకుడు ఉమామహేశ్వర్, గాయత్రి కౌన్సిలర్ ఉమాదేవి, జిఆల్లలోని శుశు అభివృద్ధి పథక అధికారులు పాల్గొన్నారు.

స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

# క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్‌ల సందర్శన

**- నూతన ఓటర్‌నమోదుపై విస్తృత అవగాహన - జిల్లా ఈ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి, కలెక్టర్ బసంత్‌కుమార్,**

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఈ-రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి , హాజరైన సంబంధిత అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:**

త్వరలో క్షేత్ర స్థాయిలో వివిధ పోలింగ్ స్టేషన్లను తనికీ చేయడం జరుగుతుందని శ్రీసత్యసాయి జిల్లా ఈ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా ఓటర్ల జాబితా సవరణ-2023అంశంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, పెనుకొండ్ సబ్ కలెక్టర్ కార్తీక్, ఇన్‌చార్జ్ డిఆర్‌ఓ మరియు పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఈ రోల్ అబ్జర్వర్ డి మురళీదర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లాకు రోల్డ్ అబ్జర్వర్‌లగా ఎన్నికల కమీసన్ తనను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో మూడుసార్లు తన పర్యటన ఉంటుందని, శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలోని సలహాలు, సూచనలను ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఏ మండలంలో అత్యధిక ఓటర్లు నమోదయ్యారు, వాటిని పరిశీలించడానికి త్వరలో క్షేత్రస్థాయిలో తన పర్యటన ఉంటుందన్నారు. ఎన్నికల కమీషన్ ప్రతి అంశాన్ని క్షణ్ణంగా పిరశీలించడం జరుగుతుందని, అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరును సవరణ కార్యక్రమంలో నమోదు చేయాలని ఈఆర్‌ఓలను ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంకు ఓటరుజాబితా తయారీ, సవరణ మిగతా 4 లో

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే..

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపునరం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మూడేళ్ల పాలనలోనే 98 శాతం పైగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఒకటి, 11 డివిజన్ల పరిధిలో స్థానిక కార్పోరేటర్లు లాలు, రామాంజినమ్మలతో కలిసి శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 11వ డివిజన్ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నగరంలో 50 సచివాయాలు పూర్తి కావడాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే చేతులు మీదుగా కట్ చేసి నేతలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు ఇంకా ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకునేందుకై గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏ గడప వద్దకు వెళ్లినా అర్హత ప్రామానికంగా తమకు ఇంటి వద్దకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు ఆనందంగా చెబుతున్నారన్నారు. ఇదే సందర్భంలో స్థానికులు తీసుకొస్తున్న సమస్యలను పరిష్కరించేందుకై సచివాలయానికి రూ.20 లక్షలను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి విడుదల చేసి ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నారన్నారు. గతంలో 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి ఇంత పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేయలేదని ఎమ్మెల్యే కొనియాడారు. సంక్షేమమే కాకుండా అభివృద్ధి కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. ప్రజలకు సీఎం మేలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు రోజుకొక కుట్రకు తెరలేపుతున్నారని విమర్శించారు.

ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా మద్దతుతో ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, మైనార్టీ కార్పోరేషన్, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, కార్పోరేటర్లు సైఫుల్లాబేగ్, బాలాంజినేయులు, సంపంగి రామాంజినేయులు, ఇషాక్, కోఆప్షన్ సభ్యులు శంశుద్దిన్, సీనియర్‌నేతలు అనంత చంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, నాయకులు గోపాల్‌మోహన్, రామయ్య, హనుమంతు, మహిళానేతలు శ్రీదేవి, కృష్ణవేణి, సుజాత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు పొంచివున్న ముప్పు..!

**- ట్యాంకు చుట్టూ మట్టికట్టకు నెర్రలు**
**- రోజు రోజుకు పెరుగుతున్న ట్యాంకు చీలికలు**
**- తేలిగ్గా తీసుకొంటున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు**

పూర్తి సామర్థ్యంతో నిండు కుండలావున్న 2వ సమ్మర్ స్టోరేజీ ట్యాంకు

ట్యాంకు గట్లు నెర్రలు చీలిన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నింబగల్లు సీపీడబ్ల్యూ పథకంకు చెందిన 2వ (పాత) సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు ముప్పు పొంచి ఉన్నట్లు స్పష్టమౌతోంది. ట్యాంకు మట్టి కట్టకు పెద్దఎత్తున నెర్రలు చీలడంతో ట్యాంకు భవిశత్తు ప్రాశార్థంగా మారే పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు నెల రోజుల క్రితం నుండి ట్యాంకు మట్టి కట్ట నెర్రలు చీలిపోయింది. ఉరవకొండతోపాటు మరో 7 గ్రామాల ప్రజలకు తాగునీటిని సరఫరా చేయడానికిగాను ఈ 3వ సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో నీటిని నిల్వ చేయడం జరుగుతూ వస్తోంది. 18 కోట్ల లీటర్ల సామర్థ్యంగల 2వ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు దాదాపు 1.5 కోట్ల రూపాయల వ్యయంతో దాదాపు నాలుగైదేళ్ల క్రితమే మరమ్మతులు చాలా కాలం వృధాగా వదిలేసి గత ఏడాది, ఈ ఏడాదే ఆ ట్యాంకులో నీటిని నింపుతున్నారు. అయితే నాడు పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరుగని ఫలితంగా నేడు ట్యాంకు గట్టు నెర్రలు చీలి తెగిపోయే పరిస్థితులు కనబడుతున్నాయి. ఇప్పటికే స్టోరేజీ ట్యాంకు నుండి సీపేజ్ (లీకేజీ) నీటి కుంటలు అక్కడ దర్శనమిస్తుండగా ఇప్పుడు ఏకంగా ట్యాంకు కట్ట రెండుగా చీలిపోతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంటోంది. అయితే ట్యాంకు కట్ట నెర్రలు రోజు రోజుకూ పెరిగిపోతున్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల మాత్రం తేలిగ్గా తీసుకుంటున్నారన్న విమర్శలు లేకపోలేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే నిపుణులతో కట్ట నాణ్యతను పరిశీలించి తగిన మరమ్మత్తులు చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని ఏదైనా జరుగరానిది జరిగి కట్ట తెగిపోతే భారీగా ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించే అవకాశాలు లేకపోలేదని, మండలంలోని 8 గ్రామాల ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పవని స్పష్టమవుతోంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల్లో ఇప్పటికైనా చలనం వస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

**దెబ్బ తింటున్న మిరప పంట :** సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నెర్రలు చీలడంతోపాటు ట్యాంకుకు మరమ్మతులు సక్రమంగా జరుగని ఫలితంగా నీటి లీకేజీ కారణంగా ట్యాంకు పక్కనేగల మిరప పంట దెబ్బతింటోంది. ట్యాంకు కింది వైపు నుండి ధారగా నీరు పంట పొలంలోకి ప్రవేశిస్తుండటంతో తేమ శాతం అధికమై 15 ఎకరాల్లో సాగైన మిరప పంటలో అధికశాతం పంట దెబ్బతింటోంది. లక్షలాది మిగతా 4 లో

# పేదలకు మేలు చేయాలన్నదే సిఎం జగనన్న సంకల్పం

## -ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పథకాల గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**యల్లనూరు, నవంబర్ 25 ప్రభాతవార్త**

పేదలకు న్యాయం చేయాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న సంకల్పమని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వేములపల్లి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానికులు తెలిపిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలు ప్రతి ఒక్కటీ అడిగి తెలుసుకుని వాటిని ప్రభుత్వం వచ్చాక నెరవేరుస్తున్నారన్నారు. మూడేళ్లలో ప్రతి రైతుకు మధ్యవర్తి లేకుండా వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందచేస్తున్నామన్నారు. జగనన్న గృహ నిర్మాణాలు జరుగుతాయని ప్రభుత్వం వాటిపై సర్వే నిర్వహించనుందన్నారు. మండలాల వారిగా ప్రతి లబ్దిదారునికి జగనన్న గృహం కట్టిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ భోగాతి నారాయణరెడ్డి, తహశీల్దార్ రమాదేవి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రామచంద్రారెడ్డి, ఇఓఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, సర్పంచులు రామాంజులరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగమహేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్నేహ, సోము, వైకాపా నాయకులు యోగానందరెడ్డి, చంద్రమౌళిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మునిస్వామినాయుడు, సచివాయం సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామంలో తిరుగుతున్న ఎమ్మెల్యే

## విద్యుత్ ప్రమాదంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్త వడ్డే రామాంజినేయులు మృతి

**- నివాళులు అర్పించిన టీడీపీ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు**

నివాళులు అర్పిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని హులికల్లు గ్రామంకు చెందిన వడ్డే రామాంజినేయులు విద్యుత్ ప్రమాదంలో చనిపోయారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం టీడీపీ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు శుక్రవారం హుల్లికల్లు గ్రామంలో వడ్డే రామాంజినేయులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ చంద్రన్న స్ఫూర్తితో రూ.5వేలు అందజేసి, అలాగే టీడీపీ సభ్యత్వం పొందినందు వల్ల తెలుగు దేశం పార్టీ అన్ని విధాలా ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దొడ్డగట్ట నారాయణ, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు, సర్పంచు చితప్ప, పార్లమెంట్ కార్యదర్శి తలారి సత్తి, కామక్కపల్లి నాగరాజు, దొణస్వామి, నాగభూషణ, నవీన్, కిష్టప్ప, పాతన్న, ఎస్.శ్రీరాములు, కమ్మ కృష్ణమూర్తి, గొల్ల కిష్టమూర్తి, వడ్డే నారప్ప, భీమలింగ వడ్డే రాము, నరేష్, ఆంజినేయులు, ఆషాది రామాంజినేయులు, రామాంజి (గోవా) గూబనపల్లి తిమ్మప్ప, ఐటిడిపి మున్సి పాలిటీ కో ఆర్డినేటర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ రూబల్ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు

వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డా.కార్తిక్‌రెడ్డి

**బొలుగుంవప్ప, నవంబర్ 25 ప్రభాతవార్త :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డా.కార్తిక్‌రెడ్డి, ప్రియాంక ఆధ్వర్యంలో ఎంఆర్ రూబల్ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ.. మహారాష్ట్రలో 9 నెలల నుంచి 2 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు వ్యాధి సోకడం వల్ల అనేక మంది మరణించారని, మన రాష్ట్రంలో కూడా జ్వరం వచ్చినప్పుడు, సోడియం తగ్గినప్పుడు ఇలాంటి వ్యాధి సోకుతుంద నర్సులకు, ఆశావర్కర్లకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ వ్యాధి సోకినప్పుడు రెండు డోసుల వ్యాక్సిన్‌ను వాడి తడిబట్టతో పిల్లలకి కప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ విజయ్‌కుమార్, సూపరింటెండెంట్ వెంకటరమణ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## తీటకల్లులో ఫ్యామిలీఫిజీషియన్ కార్యక్రమం

వైద్యం అందిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త, :** మండలంలోని తీటకల్లు గ్రామంలో శుక్రవారం వైద్యాదికారి రాజేష్‌కుమార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ఓపిసేవలు అందించి అవసరమైన మందులు అందించారు అనంతరం ధీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులు బీపి,షుగర్ వంటి వ్యాదులకు మందులు అందించారు నడవలేని పరిస్థితిలోవున్న వృధ్ధులకు ఇంటివద్దకేవెళ్ళి వైద్య పరిక్షలుచేసి మందులు అందించారు.ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది శేకర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాదించేలా చూడండి ఎంపిపి

విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

ఉపయోగంలోలేని నాడు-నేడు ఫిల్టర్‌వాటర్ ప్లాంట్

**బ్రహ్మనముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త, :** పదవతరగతిలో వదశాతం ఉత్తీర్ణత సాదించేలా చూడాలని ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ గురుకులంను తనికీ చేసిన ఎంపిపి గత 2021 సంవత్సరంలో పదవతరగతిలో ఒక్కరంటే ఒక్కరు ఉత్తీర్ణత సాదించలేకపోయారని ఈ సారైనా వందశాతం ఉత్తీర్ణత సాదించేలా టీచర్‌లు విద్యార్థులకు విద్యను భోదించాలని తెలిపారు.అనంతరం జగన్న గోరుముద్ద మోనూను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.వంటలను జడ్‌పిటీసి ప్రభావతి,సర్పంచ్ పూజ పరిశీలించి వంటల్లో నాణ్యతలోపించిందని రుచికరమైన భోజనం విద్యార్థులకు సరిపడా వడ్డించాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో సమస్యలు అడిగితెలుసుకొన్నారు.నాడు-నేడు ఫేస్ 1లో మంజూరైన ఫిల్టర్‌వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా వుందని వెంటనే ఉపయోగంలోకి తెచ్చేలా చేయాలని యంఈఓ ఓబుళపతికి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ వెంకట్‌నాయుడు,కన్వీనర్ బసవరాజు,రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,పాలబండ్ల చంద్రశేకర్,వెంకటేశులు పాల్గొన్నారు

## ప్రజల బాగోగులు ప్రజా ప్రతినిధులకు అధికారులకు పట్టవా ??

**- నిత్యం వేదిస్తున్న డ్రైనేజి సమస్య.. మీకు దండం పేడుతాం పరిష్కరించండి**

ఆవేదన వ్యక్తం చేస్తున్న మహిళలు

**రాయదుర్గం, నవంబర్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని మారెమ్మ గుడి వీది 21 వార్డు ప్రాంత ప్రజలు డ్రైనేజీ గుంతల సమస్య నిత్యం వేధిస్తూనే ఉందంటూ ఏళ్లు గడిచినా ఎన్నో మార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు మా గోడను విన్నవించుకున్నా వార్డు ప్రజలకు నాయ్యం జరగలేదంటూ ప్రజలు మహిళలు శుక్రవారం విలేకర్ల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజి సమస్యలు ఉన్నందువల్ల వర్షం వస్తున్న ప్రతి సారి కొండ గుట్టల్లో నుంచి వస్తున్న వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరుతుండడంతో ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నామన్నారు. వార్డులో కనీసం తాగునీటి సదుపాయాలు కూడా అంతంతే మాత్రమే నంటున్నారు. మా భవిష్యత్తు ఎలాగో పాయడాయింది. మా పిల్లల భవిష్యత్తు కోసం ఒక అంగన్‌వాడ్వీ స్కూల్ కట్టించాలని పలు మార్లు అభ్యర్థించినా కూడా అదిగో ఇదిగో అంటూ కాలం గడిపేస్తున్నానన్నారు. ఇంటింటికి సమస్యలే. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న సామెతలా ఉందన్నట్లు అంటున్నారు. కానీ వార్డు ప్రజలు పడుతున్న కష్టాలు మాత్రం కోకొల్లాలు, డ్రైనేజిల్లో ఎక్కడిపడితే అక్కడ గుంతల డ్రైనేజీల్లో పట్టణ ప్రజల్ని నిత్యం వేదిస్తూనే ఉందంటూ ప్రభుత్వాలు మారినా కూడా మా వార్డు పరిసర ప్రాంతలు సగటు మనిషికి మాత్రం నరకం చూపిస్తున్నాయన్నారు. డ్రైనేజి రోడ్ల కోసం ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతుంటే తమకేం పట్టదన్నట్లు ప్రజా ప్రతినిధులు, అధికారులు వ్యవహారిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## మంత్రి ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైకాపాలోకి చేరికలు

పార్టీలోకి చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న మంత్రి

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని మంత్రి క్యాంపు కార్లాయంలో కుందుర్పి మండల పరిధిలోని జంబులగుంవుల గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాల వారు శుక్రవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీచరణ్ ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైకాపాలోకి చేరారు. వీరికి మంత్రి కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు.

## శ్రీమంతం కార్యక్రమానికి హాజరైన మంత్రి

ఆశీర్వదిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని జయనగర్‌కాలనీలో వార్డు సచివాలయ ఉద్యోగి శెట్టూరు తేజశ్విని, నవీన్‌రెడ్డి శ్రీమంతం కార్యక్రమానికి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ హాజరై గర్భిణీస్త్రీని ఆశీర్వదించారు.

## రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా రాంభూపాల్‌రెడ్డి

రాంభూపాల్‌రెడ్డి

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త :** నియోజకవర్గానికి చెందిన రాంభూపాల రెడ్డిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమించారు. ఈ సందర్భంగా రాంభూపాల్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యూనియన్ బ్యాంకు కస్టమర్ ఔట్ రీచ్


మాట్లాడుతున్న ముంబాయి సెంట్రల్ ఆఫీస్ డిజిఎం శ్రీహర మోహన్ సాహు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కళ్యాణదుర్గంలో కస్టమర్ అవుట్‌రీచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం పట్టణ, పరిసర గ్రామాల ఖాతాదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వివిధ పథకాల గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ పథకాలు సేవలను ఖాతాదారులకు చేరవ చెయాలన్న ఉద్వేశ్యంతో ఈనెల 24, 25తేదీలలో దేశ వ్యాప్తంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. అందులోభాగంగా అనంతపురం రీజియన్ తరుపున కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముంబాయి సెంట్రల్‌ఆఫీస్ డిజిఎం శ్రీహరమోహన్‌సాహు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రీజియన్ హెడ్ పి.సింహాచలం పాల్గొని బ్యాంకు నూతనంగా ప్రవేశ పెట్టిన యూనియన్ ముస్కాన్ ఖాతా యొక్క ప్రాముఖ్యత, ప్రయోజనాలు, పిఎంఎస్‌బివై, పిఎంజెజెవై, ఎపివై పథకాల గురించి వివరించారు. బ్యాంకు యొక్క బంగారు ఆభరణాలపై రుణ పథకము, నూతనంగా ప్రవేశ పెట్టినటువంటి ఫిక్స్ పథకాలు ఎంతో ఆకర్షనీయంగా, ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా ఉన్నాయని వివరించారు. అందరూ ఈ పథకాలను ఉపయోగించుకుని ప్రయోజనం పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ కె.గోపన్న, కళ్యాణదుర్గం బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది, ములకలేడు, బెలుగుప్ప, బ్రాంచి మేనేజర్లు పాల్గొన్నారు.

## తాటాకులదొడ్డి రస్తాను పరిశీలించిన ఎంపిపి

రస్తాను పరిశీలిస్తున్న దృశ్యం

**బ్రహ్మనముద్రం నవంబర్ 25 ప్రభాతవార్త, :** మండలంలోని తాటాకులదొడ్డి గ్రామంకు వెళ్ళేదారిని శుక్రవారం ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి పరిశీలించారు.గడపగడప కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీచరణ్ ఇచ్చిన హామీమేరకు మంత్రి అదేశాలమేరకు తాటాకులదొడ్డి గ్రామంకు రస్తాను త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బసవరాజు,సర్పంచ్ పూజ,రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు

## గోనేహాల్‌లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం


హెల్త్ రిపోర్టును పరిశీలిస్తున్న డాక్టర్

**బొమ్మనహాళ్, నవంబర్ 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోనేహాల్ గ్రామంలో శుక్రవారం డా.గీతాభార్గవి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోనిప్రజలకు బిపి, షుగర్, గర్భవతులు, బాలింతలు, గుండె సమస్యలపై పరీక్షలు నిర్వహించామన్నారు. గృహాలకే పరిమితమైన పేషంట్లకు రక్త పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు ప్రభుత్వం అందించే ఉచిత మందులు అందించినట్లు వారు తెలిపారు. పరిశుభ్రత పాటించాలని పౌష్టికాహారం తీసుకోవాలని, శారీరక శ్రమ ఎంతైనా అవసరమని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సూపర్‌వైజర్ ఉమాదేవి, ఎంఎల్‌హెచ్‌పి అలివేలు, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఆశావర్కర్లు సరళ, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

మొక్కలు నాటుతున్న దృశ్యం

**హిందూపురం టౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త :** హిందూపురం ఎస్‌డిజిఎస్ కళాశాల ఆధ్వర్యంలో పోచనపల్లిలో కళాశాల కమిటీ అధ్యక్షులు చంద్రమోహన్, కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్, ప్రిన్సిపాల్ నాగేంద్రకుమార్‌లు ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం వాలంటీర్లు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో శుభ్రత పాటించాలని తద్వారా రోగాలను నివారించవచ్చని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

**-ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎంఎల్‌సి**

ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి

**హిందూపురం, నవంబర్ 25 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తు న్నారని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. శుక్రవారం హిందూపురం మున్సిపాలిటీ 19వవార్డు ఇందిరానగర్‌లో 80 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ ఆనాడు దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ తీసుకొచ్చారని సిఎం జగన్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత ప్రజలకు లబ్ది చేకూరే విధంగా అమలు పరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, చైర్‌పర్సన్ ఇంద్రజ, డిఎంహెచ్ఓ కృష్ణారెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఆటోనగర్‌లో నూతన డ్రైనేజి నిర్మాణం పనులకు ఎంఎల్‌సి భూమిపూజ చేశారు. ఎంఎల్‌సి మాట్లాడుతూ కాలనీల్లో త్వరలో సిసి రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తామని హామి ఇచ్చారు. అదేవిధంగా 22వవార్డు నింకంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎంఎల్‌సి నాడు - నేడు పనులకు భూమిపూజ చేశారు.

## అభ్యాసమెరుగుదలపై శిక్షణ

**పరిగి, నవంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని కొడిగెనెహళ్లి ఏపిఆర్ఎస్ పాఠశాలలో శుక్రవారం అభ్యాసమెరుగుదలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ముగ్గురు ఉపాధ్యాయులు పరిగి, మడకశిర, గుడిబండ మండలాల్లోని 269 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంఇఓ లక్ష్మీదేవి, వెంకటనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం


సభలో మాట్లాడుతున్న యంపిడిఓ యల్ నారాయణస్వామి

**కుందుర్పి, నవంబర్, 25 ,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆర్‌డిటి సంస్థ ఏరియా టీమ్ లీడర్ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలనా దినోత్స వం సిబ్బంది మహిళలు ఘనంగా నిర్వహించారు. స్త్రీలపై జరుగుతున్న అమానుష సంఘటనలపై ప్లకార్డులు చేతపట్టి ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి మానవ హారం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆర్‌డిటి కళ్యాణ మంటపంలో, సభావేదికపై .మహిళా సంఘం లీడర్లు అపిపల్లి అక్కమ్మ కలిగులిమి రాజే శ్వరి ఏటియల్ జయచంద్రారెడ్డి యంపిడిఓ యల్ నారాయణస్వామి ఆశీనులు కావడం జరిగింది యంపిడిఓ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిచెందిన స్త్రీ లు సామాజిక ఆర్థిక రాజకీయ విద్యాపరంగా అనేకసమస్యలు ఏదుర్కోంటున్నారని పేర్కొన్నారు. ఏటియల్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవాలు ఎన్ని జరిపిన వ్యకిగత మార్పు రానంతవరకు ప్రయోజనం లేదు అన్నారు. సంస్థలో జండర్ ట్రైయినింగ్స్ వేల సంఖ్యలో యివ్వడం జరిగింది అన్నారు. ఇప్పటికి ఆర్‌డిటి సంస్థ మహిళా సమస్యల పట్ల వెన్నంటి నడుస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి మహిళాసంఘాలు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులు బిఇడ్, బిపెడ్ చేయుటకు డిఇఓకు వినతి

**కొత్తచెరువు, నవంబర్ 25, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లాలో 2001 మరియు 2002 డిఎస్‌సిల ద్వారా ఉపాధ్యాయ నియమకాలు పొందిన అన్‌ట్రైన్డ్ ఉపాధ్యాయులు జీవో ఎంఎస్ నెంబర్ 342/ 1997 ఆగస్టు 30, మేరకు ఇన్‌సర్వీస్ ద్వారా బిఎడ్, బిపెడ్ చేసుకొనుటకు అనుమతి ఇవ్వాల్సిందిగా శుక్రవారం ఎపిటిఎఫ్ సంఘం నాయకులు శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షిని కోరారు. అలాగే ఆ సంఘం నాయకులు గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనేక మంది ఉపాధ్యాయులు బిఇడి చేసి ఉన్నారు. ఈ జిల్లాలో రొద్దం మండలం పెద్దపల్లి ఎంపిపి స్కూల్ ఎస్‌జి టీచర్ ఎం.శ్రీనివాసులు మరియు మడకశిర మండలం కొత్తలం ఎంపిపిఎస్ పాఠశాలలో పని చేస్తున్న ఎస్.జి.టీచర్ జి.ఎస్.శ్రీనివాసులు ఈ సర్వీసుల ద్వారా బిఎడ్, బిపెడ్ అనుమతి ఇవ్వాల్సిందిగా కోరారు.

## బిందు, తుంపర సేద్యంపై ఆర్‌బికె సిబ్బందికి అవగాహన

ఆర్.బి.కె సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అగ్రిబోర్డు చైర్మన్ ఆవుటాల రమణా రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), నవంబర్ 25, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని హహర్టికల్చర్ కార్యాలయంలో ఎపిఎంఐపి వారు నల్లమాడ, బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల ఆర్.బి.కె. సిబ్బందికి బిందు, తుంపర సేద్యంపై వాటి రిజిస్ట్రేషన్లకై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్.బి.కె సిబ్బంది బిందు, తుంపర సేద్యంకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నటువంటి ప్రతి రైతు డిడి కట్టే విధంగా తన భూమిలోనే తన స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలను వాడే విధంగా చూడాలన్నారు. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ సమయంలో రైతుల వద్ద పూర్తి అవగాహన కల్పిస్తూ సంబంధిత డాక్యుమెంట్లను సేకరించి వీఏఎలు, విహెచ్ఎలు, వారి వారి లాగిన్‌లలో మాత్రమే అప్‌లోడ్ చేస్తూ నిర్ధారిత సమయంలో ఏ కంపెనీకి అయితే రిజిస్టర్‌చేయించారో ఆ కంపెనీ వారిని సంప్రదించి రైతులకు సరైన సమయంలో పరికరాలు అందే విధంగా చూడాలన్నారు. ఒక వేళ ఆసంబంధిత కంపెనీ పరికాలు అందించడంలో జాప్యం చేసిన ఎడల మరొక కంపెనీని ఎంచుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు రైతులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, హర్టికల్చర్ ఆఫీసర్ చంద్రశేఖర్, పుట్టపర్తి ఎంపిపి రమణారెడ్డి, పుట్టపర్తి హర్టికల్చర్ ఆఫీసర్ రాంప్రసాద్, ఎఓలు నటరాజ్, సతీష్ బాబులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి నిత్యావసరసరుకులు పంపిణీ చేసిన దాతలు

**గోరంట్ల, నవంబర్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎండలబండవీధికి చెందిన మల్లికమ్మ అనే వృద్దురాలు ఎవరూ లేని అనాధ. ఆమెకు ప్రభుత్వం ద్వారా ఫించన్ మొత్తం మందులకే సరిపోతోందని కుటుంబపోషణ జరగక ఆర్థిక ఇబ్బంది పడు తున్న తరుణంలో విశ్వసాయి, అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధురాలికి ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అన్నపూర్ణ ఆదినారాయణ, బైసాని శ్రీనివాసగుప్త, బైసాని రాజేష్ భార్య రేఖలు కలిసి బియ్యం, కూరగాయలు, ఇంటికి సరిపడా సరుకులను అందచేశారు.

వృద్ధురాలికి నిత్యావసరసరుకులు అందచేస్తున్న దృశ్యం ←

## అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాలగుండ్ల

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

**గోరంట్ల, నవంబర్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని కోదండరామ స్వామి దేవాలయంలో పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ అయ్యప్ప సన్నిదానంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేసి మహా మంగళహారతి గురుస్వామి అన్నపూర్ణ ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సరోజానాగేనాయక్, ఉపసర్పంచు రాజారెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, వార్డు సభ్యులు చిట్టా శాంతా తులసికుమార్, రంగారెడ్డి, అతావుల్లా, ఇదయతుల్లా, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం

ప్రమాదాలు జరుగుతాయని స్పీడ్ బ్రేకర్లు వేయాలని ముందే చెప్పిన వార్త క్లిప్పింగ్
← ప్రమాదం జరిగిన దృశ్యం

**చిలమత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త :** ముందస్తుగా ప్రమాదాలు జరుగుతాయని విన్నవించినా, ఆందోళన చేసినా స్పీడ్ బ్రేకరు వేస్తామని హామి ఇచ్చి నిర్లక్ష్యం చేయడంతో నిండు ప్రాణం అందరూ చూస్తుండగానే పోయింది. మహిళ పరిస్థితి విషమంగా వుంది. వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం మోడల్‌కాలనీకి చెందిన నాగజ్యోతి, కుమారుడు సాయిచరణ్ హిందూపురం నుండి గోరంట్ల వైపు వెళ్లేందుకు కోడూరు మలుపు వద్ద దాటుతుండగా అదిగమనించని లారీ అతివేగంతో వారు ప్రయాణిస్తున్న స్కూటీపై దూసుకెళ్లడంతో సాయిచరణ్ (23) అక్కడికక్కడే మృతి చెందగా తల్లి నాగజ్యోతి తీవ్రగాయాలపాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది. భర్త కరోనా సమయంలో మృత్యువాత పడ్డాడని కుటుంబీకులు చెబుతున్నారు. దీంతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. వెంటనేస్పీడ్ బ్రేకర్‌లు వేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ ఆ కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో దాదాపు గంట పాటు ఆందోళన చేశారు. దీంతో ఇటు కొడికొండ చెక్‌పోస్టు ఆటు పాలసముద్రం వరకు వాహనాలు దాదాపు 5 కిలోమీటర్ల మేరకు నిలిచిపోయాయి. సిఐ వెంకటేశ్వర్లు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. ఎట్టకేలకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి న్యాయంచేస్తామని హామి ఇచ్చారు. సిగ్నల్ లైట్‌లు బారికేడ్‌లు ఏర్పాటు చేస్తామని హిందూపురం సిఐ హామి ఇచ్చారు. అయితే శాశ్వత పరిష్కారం కోసం ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసే వరకు తమ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని సిపిఐ జిల్లా నాయకులు ప్రవీణ్‌కుమార్, రామచంద్ర, వెంకటేష్, లక్ష్మినారాయణ, స్థానిక ప్రజలు పేర్కొన్నారు.

## అల్ట్రా విజన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటిపరీక్షలు

**గోరంట్ల, నవంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని పులేరు గ్రామ పంచాయతీ సర్పంచు ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో పుట్టపర్తిలోని అల్ట్రావిజన్ ఐ కేర్ సంస్థ వారి ఆధ్వర్యంలో పులేరు గ్రామంలో పంచాయతీ ప్రజలకు అందరికి శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సంస్థ వారిని పులేరు సర్పంచు ప్రభాకర్‌రావు కోరిక మేరకు ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేయాలని కోరగా వారు శుక్రవారం పులేరు గ్రామ సచివాలయంలో ఉచిత కంటి నిర్వహించగా ఆపరేషన్ అవసరం వున్న వారందరికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయించడం జరుగుతుందని సర్పంచు ప్రభాకర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులేరు సర్పంచు ప్రభాకర్‌రావు, ఎంపిటిసి తహరాబి హైదర్‌వలి, అల్ట్రా విజన్ ఐ కేర్ యాజమాన్య సిబ్బంది, డాక్టర్లు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శంకర, యోగి, ఎఎన్ఎం, ఈశ్వరమ్మ, శ్రీదేవి, ఎంఎల్‌హెచ్‌పి శిల్పా, సెరికల్చర్ సహాయకులు ఇనయతుల్లా, హైస్కూల్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు రసులప్ప, హనుమంతురెడ్డి, ప్రజలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నకిలీ పోలీస్‌ముద్దాయి అరెస్ట్

**- రూ.2.05లక్షల నగదు, రెండు ద్విచక్రవాహనాలు, పోలీస్ యూనిఫాం, బూట్లు స్వాధీనం - ఉద్యోగాలను ఇప్పిస్తానంటూ నమ్మిస్తూ డబ్బు వసూళ్లతో మోసాల వైనం**

ముద్దాయిని అరెస్ట్ చూపుతున్న పోలీసులు.

**గుంతకల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగాలను ఇప్పిస్తానంటూ యువతను మభ్యపెట్టి డబ్బు వసూళ్లతో ఓ మోసకారి, గతంలో అనేక మోసాలతో నేరాలకు పాల్పడిన నేరచరిత్ర గల 26యేళ్ల ఓ యువకుడిని శుక్రవారం గుంతకల్లు టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నట్లు గుంతకల్లు ఎస్‌డిపిఓ యు.నరసింగప్ప తెలిపారు. స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో " నకిలీ పోలీస్ "గా గుర్తింపుతో పాటు నేరచరిత్ర గల ఓ యువకుడు ముద్దాయిగా అరెస్ట్‌తో వివరాలను ఆయన వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... కర్నూలు జిల్లా మద్దికెర మండల కేంద్రంలో బి.వీరన్న గత 25యేళ్ల క్రితం తన భార్యతో పాటు చిన్నారిగా ఉన్న ముద్దాయి బండారు పృథ్వీతో కడప జిల్లా విశ్వనాథపురం గ్రామంకు వలస వెళ్లడం జరిగిందన్నారు. సదరు ముద్దాయి అక్కడనే స్థిర నివాసముంటూ ఇంటర్ వరకు చదువు సాగించి 2016 యేడాదిలో రిమ్స్ మెడికల్ కాలేజీలో ఎఫ్ఎన్ఓగా పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడి ప్రజలను సులువుగా మోసగించడం పరిపాటిగా మారిందన్నారు. ఈక్రమంలోనే సులువుగా డబ్బులను సంపాదించాలన్న నెపంతో అదే యేడాది నుండి మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో డాక్టర్‌గాను, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్లుగా నిరుద్యోగ యువతను నమ్మించసాగాడన్నారు. ఇటీవల గుంతకల్లు పట్టణంలోని భాష్యం స్కూలు వెనక బ్యాంకు కాలనీలో నివాసం చేస్తూ నిరుద్యోగ యువతకు తాను ఓ పోలీస్‌నంటూ వివిద ప్రభుత్వ ఉద్యోగాలను ఇప్పిస్తానంటూ నమ్మిస్తూ వాటిని డబ్బుతో విలువకట్టి విక్రయాలుగా ఆశావహుల వద్ద నుండి డబ్బులను దండుకోవడం దినచర్యగా మారిందన్నారు. ఓ మోసకారిగా పోలీసునంటూ నమ్మిస్తూ కడప,హైదరాబాద్,వరంగల్,అనంతపురము తదితర జిల్లాల ప్రాంతాలలో తనపేరును చింటూగాను, హర్షారెడ్డిగాను, రాజేష్‌రెడ్డిగాను ఆశావహుల వద్ద పరిచయాలుగా దాదాపు రూ.50లక్షలకు పైగా వసూళ్లకు పాల్పడినట్లు తమకు అనేక ఫిర్యాదులు అందాయన్నారు. ఈ విషయమై స్పందించిన ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప ఆదేశాల ఉత్తర్వులతో తాను ఏర్పాటుచేసిన పోలీస్ బృందాలచే ముద్దాయి కదలికలపై ప్రత్యేక నిఘా వేయడం జరిగిందన్నారు. తమ సిబ్బంది నిఘా ఫలితంగా ముద్దాయి పృథ్వీ స్థానిక పట్టణ శివారులోని కొనకొండ్ల రోడ్డు అండర్ రైల్వేబ్రిడ్జి సమీపంలో పట్టుబడగా అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. తమ విచారణలో రూ.2లక్షల 5వేలు నగదు, రెండు ద్విచక్రవాహనాలు, పోలీస్ ఐడి కార్డు,పోలీస్ యూనిఫామ్‌లతో పాటు వాటికి సంబందించిన నేమ్‌ప్లేట్స్, విజిల్ కార్డులు, తెలంగాణా,సైఫరాబాద్,ఆంధ్రప్రదేశ్ పోలీస్ లోగోలు, పోలీస్ బూట్లు, పోలీస్ క్యాప్‌లను స్వాధీనం చేసుకుని వాటిని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇలా ఉద్యోగాల కల్పనగా నిరుద్యోగ యువత పట్ల పలు మోసాలకు పాల్పడుతున్న సంఘటనల పట్ల యువత అప్రమత్తం అవశ్యమని, ప్రభుత్వ ఉద్యోగాలు ఆయా చట్ట నిభంధనల మేరకు అర్హులకు మాత్రమే దక్కుతుందన్న సత్యాన్ని గుర్తించాలని హితవు చెప్పారు. ఇలాంటి మోసకారుల మాయమాటలకు నిమ్మి మీ మీ డబ్బులను పోగొట్టుకోవడం యువతకు తగదన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్,టూటౌన్ సిఐలు రామసుబ్బయ్య, పి.గణేష్‌లతో పాటు ఎస్సైలు నరేంద్రకుమార్,ఎఎస్ఐ రామకృష్ణారెడ్డి, హెచ్‌సి వై.ఓబులపతి, పిసిలు బాబు, దాదాఖలందర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మకు సిద్ధమవుతాం
## - కమిషనర్‌కు వినతిపత్రం అందించిన సిఐటియు కార్మిక సంఘం నాయకులు

అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థలో పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 2021 జనవరి నెలలో ఒకరికి వేతనం, 409 మంది కార్మికులకు హెల్త్ అలవెన్స్ బకాయిలు, అదే విధంగా సెప్టెంబర్‌లో ఒకరికి, అక్టోబర్‌లో ఇద్దరికి బకాయి ఉన్న జీతాలు, 2022 జూన్ నెలలో ఐదు మంది కార్మికులకు బకాయి ఉన్న జీతాలు,జులై నెలలో 17 మంది కార్మికులకు బకాయి ఉన్న జీతాలు, సెప్టెంబర్‌లో ఒకరికి బకాయి ఉన్న జీతం చెల్లించాలని, అదే విధంగా రెగ్యులర్ కార్మికులకు బకాయి ఉన్న యూనిఫాం, కుట్టు కూళ్లు, చెప్పు లు, కొబ్బరి నూనె, డిఎలు, ఇంక్రిమెంట్లు, రక్షణ పరికరాలు వెంటనే ఇవ్వాలని, పనిముట్లు సకాలంలో అందించాలని, రెండు సంవత్సరాల బకాయి ఉన్న సరెండర్ లీవ్ వెంటనే చెల్లించాలని, కార్మికులకు మూడు ఖాతా లలో ఉన్న ఈపిఎఫ్‌ను మొత్తం ఒక ఖాతాలోకి మెర్జ్ చేయాలని, చనిపోయిన ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈపిఎఫ్ ద్వారా వచ్చే డెత్‌బెనిఫిట్స్‌ను సంస్థ ద్వారానే ఇప్పించాలని, ఈఎస్ఐ కార్డులలో ఉన్న తప్పులను సవరించి కార్మికుల అందరికీ వైద్యం అందేలా చూడాలని, ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు, హెల్త్ అలవెన్స్ తదితరాలను వెంటనే పరిస్క రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, ప్రధాన కార్యదర్శి కె.నాగభూ షణ, నగర అధ్యక్షులు ఎర్రి స్వామి, కోశాధికారి తిరుమలేషు, సహాయ కార్యదర్శి బత్తల, ఆది నారాయణ,రాష్ట్ర అండ్ జిల్లా మహిళా కన్వీనర్స్ లక్ష్మీ దేవి, లక్ష్మినర సమ్మ, కమిటీ సభ్యులు రాఘవేంద్ర ప్రసాద్, ఇంజినీరింగ్ సెక్షన్ మురళీ సమక్షంలో ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, సిఐటియు నగర ఓల్డ్ అండ్ న్యూట ఔన్ అధ్యక్ష కార్యద ర్శిలు బాబు, వెంకటనారాయణ, ముర్తుజ హాజరై కమిషనర్‌కి కార్మికుల సమ స్యలను వివరిస్తూ వెంటనే పరిష్కారం చేయాలని, పరిష్కారం కాని పక్షంలో వచ్చే నెల డిసెంబర్‌లో మెరుపు సమ్మె చేయడానికి కూడా వెనుకాడబోమని వినతిపత్రం అందజేస్తూ తెలియజేశారు. కమిషనర్ స్పందించి సమస్యలపై విచారణ జరిపి ఒక్కొక్కటిగాపరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

# సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు విజేతలుగా నిలవాలి

ఎస్కేయూ, నవంబర్ 25 ప్రభాతవార్త

సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జాతీయ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాల, బాలికల జట్ల క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కర్నూలు పట్టణంలోని మాంటిస్సోరి ఏ క్యాంప్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాంటి స్సోరి స్కూల్ ప్రిన్సిపాల్ రమాజ్యోతి, ఎల్ఆర్ మౌర్య ప్రధాన కార్యదర్శి సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా, శ్రీకాంత్ తోరాట్ ట్రెజరర్, సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ ఆఫ్ ఇండియా, వెంకటేషులు సిఈఓ, జాయింట్ సెక్రెటరీ, శోభన్‌బాబు జాయింట్ సెక్రెటరీ, జాకీర్ హుస్సేన్ టోర్నమెంట్ ఆర్గనైజర్, నాగేంద్ర కార్యదర్శి, విజయ్ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమాజ్యోతి మాట్లాడుతూ.. జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు కర్నూలు పట్టణంలో మా పాఠశాల వేదికగా జరగడం ఆనందించ దగ్గ విషయమని మా మాంటిసోరి స్కూల్ యాజమాన్యం క్రీడలను ప్రోత్స హించడంలో ముందుంటుందని మా మాంటి సోరి విద్యా సంస్థల వేదికగా భవిష్యత్తులో ఎలాంటి క్రీడా కార్యక్రమాలు జరిగినా వసతి సౌకర్యం కల్పించడానికి ముందుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బాల, బాలికల జట్లు జాతీయ స్థాయి టోర్నమెంట్ మొదటి స్థానం సాధిం చాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు కుబేర్, కేశవ మూర్తి, గోపా ల్‌రెడ్డి, చంద్ర కోచులు సాయి, అశోక్, బద్రి, జగదీష్, మహేష్, సింహాద్రి, లక్ష్మికళ్యాణ్, లోకేష్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులను అందజేస్తున్న దృశ్యం

# నిశ్శబ్దాన్ని వీడి ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలి
## - తరిమెల పిహెచ్‌సి డా.ఫిర్దోషి బేగం

శింగనమల, నవంబర్ 25 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగాఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అలాగే నిశ్శబ్దాన్ని వీడి ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని తరిమెల పిహెచ్‌సి డాక్టర్ ఫిర్దోషి బేగం పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం వారు వైద్య శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా హెచ్ఐవిపై కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తరిమెల పిహెచ్‌సి డాక్టర్ ఫిర్దోషి బేగం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చైల్డ్ ఫండ్ ఇండియా ఫండ్ వర్కర్స్ స్కీమ్ డీఆర్‌పి రమేష్‌యాదవ్, హెచ్ఐవిఎలా వస్తుంది, ఎలా రాదు, సోకిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోం చేసుకోవాలన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారిని ఎటువంటి వివక్షతకు గురి చేయరాదని, యువత హెచ్ఐవిపై అవగాహన ఉండి దాని భారిన పడకుండా తమ జీవితాన్ని కాపాడు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ తిప్పేస్వామి, సూపర్‌వైజర్ ఉమామహేశ్వరి, ఎంపిహెచ్ఎ రమణయ్య, నాగరాజు, బాబాఫకృద్దీన్, శోభా,మౌనిక, ఉషా, ఏఎన్ఎం శశికళ, పెద్దన్న, విజయభాస్కర్, గురు నారాయణ, శ్రీరాములు, స్వప్న, మారుతి, ఆశావర్కర్లు ఆది లక్ష్మి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తరిమెల పిహెచ్‌సి డా.ఫిర్దోషి బేగం

# అనంతపురం నగరంలో నీటి సరఫరా, నీటి పన్ను వసూళ్లపై సమావేశం

మాట్లాడుతున్న కమిషనర్ భూగ్యలక్ష్మి

పాల్గొన్న ఇంజినీర్లు, అమెనిటీస్ తదితరులు

అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ, శుక్రవారం ఉదయం నగర పాలక మీటింగ్ హాల్‌లో ఇంజినీర్లు, అమెనిటీస్ కార్యదర్శిలు, నీటి విభాగపు ఫిట్టర్లు, రెవెన్యూ అధికారులతో కమిషనర్ భాగ్యలక్ష్మి సమావేశం నిర్వహించారు. అనంతపురంలో నీటి పన్ను 13 కోట్లు వరకు పెండింగ్‌లో ఉండడంపై ఎందుకు వసూళ్ల చేయలేకపోయారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ వరకు గడువు ఇస్తున్నామని ఆలోగా నగరంలోని అన్ని డివిజ న్లలోని ప్రజలకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. లేని పక్షంలో సిబ్బందిపై చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర పాలక ఎస్ఈ నాగమోహన్, అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఆర్ఓ సతీష్‌కుమార్, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్కేయూ మేనేజ్‌మెంట్ విభాగంలో వైవా

ఎస్కేయూ, నవంబర్ 25 ప్రభాతవార్త

ఎస్కేయూ మేనేజ్‌మెంట్ విభాగంలో రిటైర్డ్‌ప్రొఫెసర్ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో విజయవాడ ఆడిషనల్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ప్రసాద్‌రావు, పిహెచ్ డి వైవా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రభాకర్, బిఓఎస్ చైర్మన్ ప్రొ.మురళీ కృష్ణ,ప్రొ. వేణుగోపా ల్‌రావు, ప్రొఫెసర్ అనిత, డాక్టర్ కృష్ణుడు పాల్గొన్నారు.

వైవా నిర్వహిస్తున్న దృశ్యం

# సైబర్ అలర్ట్.. అనంతపురం జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, నవంబర్ 25 ప్రభాతవార్త

ఆన్‌లైన్ బ్యాంకింగ్ విషయంలో జరిగే కొన్ని మోసాల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బంది పడాల్సి వస్తుందని జిల్లా ఎ స్పీ పక్కీరప్ప కాగినెల్లి హెచ్చరించారు. మీ క్రెడిట్ కార్డు స్కోర్‌చక్ చేసుకోవడానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి. రూ.25000లకి ఇమీ లోన్ అప్లికేషన్ అప్రూవ్ అయింది. వెంటనే కింది లింక్‌క్లిక్ చేస్తే మీకు వడ్డీ రేట్ తక్కువ పడుతుంది. ఇలాంటి ఈ మెయిల్స్, ఎస్ఎంఎల్, వాట్సాప్ మెసేజ్‌లు వస్తుంటాయి. బాగా ప్రాచుర్యంలో ఉన్న బ్యాంక్ పేర్లు, లోగోలు, బ్రాండ్ రంగులతో కంటెంట్ ఉంటుంది. కానీ బ్యాంకు నుంచి వచ్చిన సందేశాలు కావవి అని భావించాలన్నారు. ఎవరైనా ఇటువంటి మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైంలో కానీ, 1930కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శ్రీ చైతన్య ఏటిపి-10 పాఠశాలలో ట్రాఫిక్ అవేర్‌నెస్ ప్రోగ్రాం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

స్థానిక రుద్రంపేట బైపాస్ శ్రీ చైతన్య ఏటిపి-10 పాఠశాలలో రహదారి భద్రతపైన ర్యాలీని రుద్రంపేట ఫ్లైఓవర్ నుంచి అంబే ద్కర్ ఫ్లైఓవర్ వకు అనంతపురం జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల ఏజీ ఎం సుబ్బారెడ్డి జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో భాగంగా విద్యార్థులు పాల్గొని ట్రాఫిక్ అవేర్‌నెస్ గురించి స్లోగన్స్‌ఫాలో ట్రాఫిక్ రూరల్స్ డోంట్‌డ్రంక్ అండ్ డ్రైవ్ వేర్ సీట్ బెల్ట్ వేర్ హెల్మెట్ అను నినాదాలతో ప్లాగ్స్, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, డీన్ సతీష్, సరిత, జోనల్ పిఈటి విజయ్‌కృష్ణన్, పిటి శివప్రసాద్, డాన్స్ మాస్టర్ విష్ణు, డ్రాయింగ్ మాస్టర్ మధుకర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు రద్దు చేయడం అన్యాయం
## - మా పొట్టగొడితే మీకు పుట్టగతులు ఉండవు
## - విలేకర్ల సమావేశంలో సాకే హరి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేయడమంటే నమ్మక ద్రోహం చేసినట్లుగా భావిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. శుక్రవారం అశోక్ నగర్‌లోని జెఏసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సాకే హరి మాట్లాడుతూ.. నవరత్నాల పేరుతో ఒక్క అవకాశం అని నమ్మించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన చెందారు. దళిత, గిరిజనులకు ప్రాణ వాయువైన సంక్షేమ పథకాలను రద్దు చేయడం ముమ్మాటికి మోసమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ బండారు కదిరప్ప, దళిత హక్కుల సంఘం రేఖల కుంట రామాంజినేయులు, మహిళా అధ్యక్షురాలు గుజ్జల ముత్యాలమ్మ, జేఏసి నాయకులు రామ కృష్ణకుమార్ స్వామి, గాండ్లపర్తి రాజు, నరేష్, నాగార్జున, లోకేష్, నాగరాజు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఓరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

.ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) అనంతపురం, వాణిజ్యశాస్త్ర విభాగములో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.గురుమోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన కళాశాల అదనపు ప్రిన్సిపాల్ విద్యార్థులు సంఘజీవులే. సంఘంలో భాగస్వామ్యములే. కాబట్టి సంఘసేవ (సోషియల్ సర్వీస్) విద్యార్థుల బాధ్యత. విద్యాభ్యాసానికి ఆటంకం లేకుండా సంఘ సేవ చేసే అవకాశాలు ఉన్నాయి. ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్షణం. అదే విధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మన వల్ల ఆ పది మందికి ప్రయోజనం ఉండాలన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి శ్రీరాములు నాయక్, ఉపన్యా సకులు డా.మల్లికార్జున, ఎన్ఎస్ఎస్‌తో తమకున్న అనుబంధాన్ని తెలిజేస్తూ రాష్ట్ర, దేశీయ స్థాయి మంచి కోఆర్డినేషన్, అవార్డు ఎలా అందుకోవాలి అన్న విషయాలకు కూలంకుశంగా తెలియజేశారు. అంతేకాకుండా వాణిజ్య శాస్త్ర ఉపన్యాసకులు డా.షర్మిల, రాజన్న, బాల ఓబులేసు, అశోక్‌కుమార్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చివరగా విద్యార్థినీ, విద్యార్థులు ఉపన్యసించారు.

# క్రైస్తవులపై దాడిని తీవ్రంగా ఖండించిన టీడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటెస్వామిదాస్

అనంతపురం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో గురువారం క్రైస్తవులపై జరిగిన దాడిని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ తీవ్రంగా ఖండించారు. కొంత మంది మతోన్మాదులు, క్రైస్తవులను అడ్డగించి కరపత్రాల ను బైబిలు గ్రంథాన్ని కాల్చి స్త్రీలను జుట్టుపట్టి లాగి దాడి చేసి నానా దుర్భా షలాడడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. కొంత మంది సేవకులను కొట్టి దుర్భాషలాడుతూ బైకులను కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇది సభ్య సమాజం తలదించుకునే సంఘటన అని ఒక ప్రకటనలో తెలిపారు. అందరూ కుల మతాలకు అతీతంగా సోదర సహోద రీలుగా సామరస్యంగా ఉన్న తాడిపత్రి పట్టణంలో ఇలా జరగడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం సత్వరం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనకు కార కులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. క్రైస్తవులపై దాడులు ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు కొనసాగి స్తామని హెచ్చరించారు.


ఈటె స్వామిదాస్

# డిసెంబర్ 15న పెన్షనర్స్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఆంధ్రప్రదేశ్ జిల్లా శాఖ అనంతపురం కార్యవర్గపు కాల పరిమితి ముగిసినందున డిసెంబర్ 15న ఎన్నికలు నిర్వహించుటకు ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఎన్నికల అధికారిగా రా ష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఐ.నారాయణస్వామి, సహాయ ఎన్నికల అధికారిగా అదనపు సెక్రెటరీ జి.రామానుజరావు, ఎన్నికల పర్యవేక్షకులుగా అబ్దుల్ ఖలీం వ్యవహరిం చనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 15న ఎన్నికలు లలిత కళాపరిషత్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుంది. డిసెంబర్ 2న ఉదయం 11 గంటలకు ఓటర్ల జాబితాను విడుదల చేయడం, 3న అభ్యంతరాల స్వీకరణ, 3న 4 గంటలకు తుది జాబితా, 5న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు.

# ఆహారపు అలవాట్ల వల్లే..పిల్లల్లో ఊబకాయం
## - కిమ్స్ సవేరా మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ మనోజ్‌కుమార్

అనంతపునరం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త

నేటి జీవన శైలి మూలంగా పిల్లల ఆహార అలవాట్ల వల్ల ఊబకాయం దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యగా మారిందని కిమ్స్ సవేరా కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు మనోజ్‌కుమార్ పేర్కొన్నారు. నవంబర్ 26న జాతీయ ఊబకాయ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర వారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ఊబకాయం వల్ల పిల్లల్లో అనారోగ్య సమస్యలు ప్రధాన సమస్యగా మారిందన్నారు. అధిక బరువు సమస్య ప్రస్తుతం ఎక్కువ మంది పిల్లలు యుక్త వయస్కులను ప్రభావితం చేస్తోందన్నారు. భారతదేశం ప్రపం చంలోనే రెండో దేశంగా ఈ సమస్య ఎదుర్కొంటోందన్నారు. చిన్నారుల ఆహారపు అలవాట్ల వల్లే ఈ సమస్య వస్తోందని దీనికి కారణం క్యాలరీల అసమతుల్యతే అన్నారు. గతంలో పోలిస్తే 10 రెట్లు ఎక్కువగా ఊబకాయ సమస్య పెరిగిందని, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే చెబుతోందన్నారు. 2030 నాటికి ప్రతి పది మంది భారతీయ పిల్లల్లో ఒకరు ఊబకాయం భారిన పడుతారని అంచనా వేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆహా రపు అలవాట్లను జాగ్రత్తగా గమనించాలని ఆయన సూచించారు. మంచి ఆహారం మాత్రమే తీసుకునేలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం, వ్యాయామం చేయించడం, ఆటలు అధికంగా ఆడుకుని, టీవీ చూస్తూ ఉండటాన్ని తగ్గించడం వల్ల ఊబకాయం నుంచి పిల్లలను రక్షించుకోవచ్చని ఆయన సూచించారు.

డాక్టర్ మనోజ్ కుమార్

# నిరుద్యోగులను విస్మరించిన.. సీఎం జగన్
## - యువమోర్చ రాష్ట్రప్రధాన కార్యదర్శి బైరెడ్డి శబరి

అనంతపునరం సిటీ, నవంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్రంలో నిరుద్యోగులను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారని యువమోర్చ రాష్ట్రప్రధాన కార్యదర్శి బైరెడ్డి శబరి విమర్శించారు. భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి అధ్యక్ష తన యువమోర్చ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నగరంలో శుక్రవారం నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా యువమోర్చ రాష్ట్రప్ర ధాన కార్యదర్శి బైరెడ్డి శబరి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఎప్పుడు వదులుతారు.. అసలు వదులుతారా లేదా అని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. యువతను నమ్మించి వైసీపీ ప్రభుత్వం రోడ్డున పడేశారని ఆరోపించారు. అగ్రవర్ణ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొస్తే రాష్ట్రంలో అమలు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. అదే విధంగా మహిళలపై రాష్ట్రంలో దాడులు పెరుగుతున్నాయని, మహిళలకు రక్షణ లేదని విమర్శించారు. స్థానిక ప్రజా సమస్యలపై యువమోర్చ పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో యువ మోర్చ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, జోనల్ ఇన్‌చార్జ్ ఆదిశేషు, కార్యవర్గ సభ్యులు అజేష్ యాదవ్, కిసాన్‌మోర్చ రాష్ట్రకార్యవర్గ సభ్యులు అంజిబాబు, చంద్రకళ, రామ్ ఆదిత్య, దాము, రాజశేఖర్, విశాలరెడ్డి, చిన్ని, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యువమోర్చ రాష్ట్రప్రధాన కార్యదర్శి బైరెడ్డి శబరి

# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు హిజ్రాలు సద్వినియోగం చేసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై హిజ్రాలకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని ఎన్‌జిఓ భవనంలో అబ్దుల్ రసూల్ అసిస్టెంట్ డైరె క్టర్, వివకలాంగుల సంక్షేమ శాఖ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడి, డీఆర్‌డిఏ, మెప్మా, హౌసింగ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, డిస్ట్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, ఈడి, మైనార్టీ, ఎస్‌సి, ఎస్‌టి, బిసి కార్పోరేషన్ పోలీసు డిపార్ట్‌మెంట్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార క్ర మంలో జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై హిజ్రాలకు అవగాహన కల్పిస్తూ, ఇంకా సంక్షేమ పథకాలు అంధని హిజ్రాలు, సంబంధిత అధికారులను సంప్రదించి పొందాలని,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు.

మాట్లాడుతున్న అధికారులు

# సున్నా వడ్డీ పంట రుణాలు వడ్డీ

గార్లదిన్నె, నవంబర్ 25 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో రైతు భరోసా కార్యాలయంలో 2021-22 ఖరీఫ్‌కు సంబంధించి ఈ నెల నవంబర్ 29 రైతులకు వారి ఖాతాల్లో ముఖ్య మంత్రి జమ చెయ్యడం జరుగుతుంది. లక్ష లోపు పంట రుణం తీసుకుని సంవత్సరం లోపు చెల్లించిన రైతులకు ఇది వర్తిస్తుంది. ప్రభుత్వం వారు 2021 ఖరీఫ్‌కు సంబంధించి రైతుల జాబతా విడుదల చేశారు. గ్రామాల వారిగా ఆర్‌బికె రైతుల జాబితాను సోషల్ ఆడిట్ కొరకు ఆర్‌బికెలో ఉంచడం జరుగుతుంది. రైతులందరూ జాబితాను సరిచూసుకోవాలని తెలియజేశారు. అర్హులైన రైతులు ఉండి, వారి పేరు జాబితాలో లేకపోతే బ్యాంకు మేనేజర్ సంతకం చేయించి ఆర్‌బికె సిబ్బందికి దరఖాస్తు ఇవ్వాలని తెలియ జేశారు. గార్లదిన్నె మండలంలో 790 మంది రైతులకు గా ను 1787001 ప్రభుత్వం వారు ఎస్‌విపిఆర్ కింద విడుదల చేయడం జరిగింది.

నోటీస్‌బోర్డులో సూచిస్తున్న రైతుల వివరాలు

# ఎంపి తలారి రంగయ్యను పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, నవంబర్ 25 ప్రభాతవార్త

ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురైన అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యను శుక్రవారం ఆయన నివాసంలో, ఈ విషయం తెలుసు కున్న రాష్ట్ర విద్యా శాఖ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. వారితోపాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఎంపి తలారి రంగయ్యను పరామర్శిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

# పోలీస్‌స్టేషన్‌లో గ్యార్మీ వేడుకలు

గార్లదిన్నె, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో గ్యార్మీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతం గా గ్యార్మీ వేడుకలను పోలీస్‌స్టే షన్‌లో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి వరకు గ్యార్మీ వేడుక పండుగను నిర్వహించకపోయినా నూతనంగా బాధ్యతలు చేపట్టి నటువంటి ఎస్ఐ సాగర్ నిర్వహించడంతో ఎంతో సంతోషంగా ఉందని పోలీస్ సిబ్బంది అన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల ఎస్ఐ, నార్పల ఏఎస్ఐ దేవదాస్, దేవనాగేష్, నరేష్, నరేంద్ర బాబాఫకృద్దీన్, రామాంజినేయులు, డాక్య నాయక్, మునీంద్ర, మౌనిక రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యార్మీ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# అయ్యప్ప స్వామి ఉత్సవానికి విరాళం

శింగనమల, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలకేంద్రంలో జరగనున్న అయ్యప్పస్వామి గ్రామ ఉత్సవ కార్యక్ర మానికి శుక్రవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్పస్వామి గ్రామ ఉత్సవానికి విరాళం ఇవ్వడం చాలా సంతో షంగా ఉందని ప్రజలందరికీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

విరాళాలు అందజేస్తున్న దండు శ్రీనివాసులు

# ఆత్మకూరు హైస్కూలును సందర్శించిన ఆర్‌టిసి జోనల్ చైర్మెన్ మాల్యవంతం మంజుల

ఆత్మకూరు, నవంబర్ 25 ప్రభాతవార్త

ఆర్‌టిసి జోనల్ చైర్మెన్ యం. మంజుల ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో సమావేశం కాగా పి, యాలేరు, నుస్సికొట్టాల, సిద్ధరాం పురం,యంయం పల్లి విద్యార్థులు పాఠశాలకు రావాలంటే రవాణా సౌక్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ ఆవేదనను,పలు సమస్యలను ఆమెకు తెలియ జేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మెదటగా ఫ్రీ పాసులు తీసుకొండని,మీ సౌకా ర్యాం తొందరులోనే బస్సు సౌకర్యం కల్గించుటకు కృషి చేస్తానని విద్యా ర్థులకు హామీఇచ్చారు.మీ తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ బస్సులోనే ప్రయా ణించేటట్లు విద్యార్థులు చెప్పాలని తెలియజేశారు. విద్యార్థులకు అసౌకర్యం కల్గుకుండా బస్సును ఏర్పాటు చేస్తాను, మీరు చక్కగా చదివి ఉన్నతస్థాయికి వెళ్ళాలని కోరారు.పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను శాలవాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌టిసి జోనల్ చైర్మెన్ యం,మంజుల

# శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఈఓ పద్మప్రియ

మాట్లాడుతున్న డిప్యూటీ డీఈఓ పద్మ ప్రియ

శిక్షాణ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు

శింగనమల, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న లిప్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం డిప్యూటీ డీఈఓ పద్మప్రియ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని పిల్లలకు చక్కటి బోధన చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ నరసింహరాజు, శింగనమల జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం సుజాత, మండల వ్యాప్తంగా అన్ని జిల్లా పరిషత్ హైస్కూళ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఫార్మసిస్టుకు ఘన సన్మానం

శింగనమల, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో ఫార్మసిస్టు గ్రేడ్-2గా పనిచేస్తూ పదోన్నతి పొంది గ్రేడ్-1గా ఉమాదేవికి శుక్ర వారం కమ్యునిటీ హెల్త్ సెంటర్ లో వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్య క్రమంలో డాక్టర్ రమణనాయక్, మెడికల్ ఆఫీసర్ రోషన్‌సాబ్, గైనకాలజిస్టు చంద్రకళ, హెడ్‌నర్సు వరలక్ష్మి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.రమణానాయక్ మాట్లాడుతూ.. 2010 నుంచి ఉమాదేవి ఫార్మా సిస్టుగా సేవలు అందిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

ఉమాదేవికి పూల బొకేను అందిస్తున్న డా.రమణానాయక్

# శ్రీ మౌనగిరి క్షేత్రాన్ని సందర్శించిన రాప్తాడు ఎమ్మెల్యే, సతీమణి

ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సతీమణి

రాప్తాడు, నవంబర్ 25 ప్రభాతవార్త)

రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం గ్రామ సమీపన శ్రీ మౌనగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని శు క్ర వారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, సతీమణి మనోరమ, ఎంపిపిటి చిట్రెడ్జి జయలక్ష్మీ సత్యనారాయణరెడ్డి, జెడ్పిటిసి పసుపుల హేమవతి ఆదినా రాయణలు ఆలయాన్ని సందర్శించి శ్రీ ఆంజేయస్వామిని దర్శించుకుని పాలాభిషేకం, తదితర పూజలు అభిషేకాలు చేయించుకుని మొక్కులు తీరు చ్కున్నారు.

# రఘువీరారెడ్డిని కలిసిన నూతన ఏపిసిసి అధ్యక్షులు

అనంతపునరం, నవంబర్ 25 ప్రభాతవార్తబ్యూరో

నూతనంగా ఎన్నికైన ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు డా.నీలకంఠాపురం రఘువీరారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసం దర్భంగా రగువీరారెడ్డికి శాలువాతో సత్కరించారు.


రఘు వీరారెడ్డి తో గిడుగు రుద్రరాజు


బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా B.NAGA SREENIVASULU, S/o B.VENKATARAMUDI, H.No.00, LAKSHUMPALLI(V), PEDDAVADAGURU (M), ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property Holder Name : B.NAGA SREENIVASULU
SY No:713, PLOT No: 87 Total: 3 CENTS
The property is situates in PEDDAVADUGURU(M), ATP with the following particulars.
DOC NO: 3661/2018
East: ROAD, West: PLOT No: 76, North: PLOT No: 86, South: PLOT No: 88
C.RAMESHNATH REDDY (Advocate) Tadipatri

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా M.RAJA S/o M.YALAYYA, H.No: 2/124, VANGANURU(V), TADIPATRI, ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property Holder Name : M.RAJA
SY No: 91-M, Total: 7 CENTS
The property is situates in TADIPATRI (M) with the following particulars.
DOC NO: 560/2020
East: PILLAKALUVA(RASTHA), West: Land of Sy No: 91-L, North: 6 Cents of Schedule property belongs to T.Nallaiah, South: 9 Cents of Schedule property belongs to Mandla Nagendra
C.RAMESHNATH REDDY (Advocate) Tadipatri

## చెలిమేపల్లిలో గడపగడపకు వైసీపి కార్యక్రమంలో పాల్గోన్న మంత్రి ఉషాశ్రీచరణ్

బ్రహ్మసముద్రం, నవంబర్ 25 ప్రభాతవార్త,
ప్రతి గడపకు సంక్షేమఫలాలు అందించిన ఘనత వైసీపి ప్రభుత్వంకే దక్కుతుదని స్త్రీ శిశుసంక్షేమశాకా మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు.మండలం లోని చెలిమేపల్లి గ్రామాలలో గడపగడపకు వైసీపి కార్యర్రకమంలో భాగ ం గా ప్రతిగడపకు తిరిగి ప్రజలకు సంక్షేమఫలాలు అందుతున్న తారును అడిగి తెలుసు కొన్నారు.అనంతరం సచివాలయంను తనికీచేశి రికార్డులను అరిశీ లించి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమఫలాలు అందించాలని తెలిపారు అంగన వాడి కేంద్రంను పరిశీలించి పిల్లలకు,గర్భవతులకు పౌష్టికాహారం అందించడంలో అలసద్వం వహించకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి ప్రభావతి,ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి,జిల్లా సహకారబ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు,కన్వీనర్ బసవరాజు,వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసా ద్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు అశో క్‌రెడ్డి, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, పాలబండ్ల చంద్రశేకర్, ఎంఎ టీసీలు భూషప్ప, నగేష్, నరశింహులు,సర్పంచ్‌లు పూజ, మంజునాథ, సంజీవ,ప్రతాప్‌రెడ్డి, తదితరులు కార్యకర్తలు పాల్గోన్నారు

సంక్షేమఫలాలు వివరిస్తున్న మంత్రి

## ఓటరు జాబితా సవరణలో రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకురండి
### - ఎన్నికల అబ్జర్వర్ మురళీధర్‌రెడ్డి

అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో
ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకురావాలని ఎన్నికల అబ్జర్వర్ మురళీధర్‌రెడ్డి అధికారులతో పేర్కొ న్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లోఎన్నికల అబ్జర్వర్ మురళీధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిసె ంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్‌లు ప్రత్యేక ఓటరు సవరణ-2023 కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ మురలీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంతో కీలకమైన ఎన్నికల ప్రక్రియ ఓటర్ జాబితా తయారీతో ప్రారంభం అవుతుందన్నారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడం, డూప్లికేట్ ఓట్లను పూర్తి స్థాయిలో తొలగించడంతోనే ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే సిద్ధాంతానికి కట్టు బడినట్టు అవుతుందన్నారు. ఓటరు జాబితా తయా రీ గురించి రాజకీయ పార్టీలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. అధికారులతో తమ అభిప్రాయాలు పంచుకునేందుకు రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలన్నారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపు, ఆధార్ ఓటర్‌కార్డు అనుసంధానం వంటి అంశాల్లో రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో పోలింగ్ ఏజెంట్లను నియమించు కుని అధికార యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ గాయత్రిదేవి, అన్సెట్ సీఈఓ కేశవనాయుడు, డీఆర్‌డిఏ పిడి నరసిం హారెడ్డి, జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, ఆర్డిఓలు మధుసూధన్, నిశాంత్‌రెడ్డి, జె.రవీంద్ర, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్నికల అబ్జర్వర్‌మురళీధర్‌రెడ్డి

కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, జెసి, జిల్లా అధికారులు

## ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం
### - జగనన్నతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం - గోరంట్లలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల, నవంబర్ 25 ప్రభాతవార్త
ముఖ్యమంత్ర వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పెను కొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణం లోని 3, 4 వార్డుల్లోని రెడ్డివారివీధి, బాలికల ఉన్నత పాఠశాల వీధి, బస్టాండ్ ప్రాంతంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఇప్పటి వరకు మూడేళ్లలో ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలతో పాటు ఇంకా ఏమైనా సంక్షేమ పథకాలు అందకపోయినా అధికా రులతో అక్కడికక్కడే ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ వైఎస్ జగన్‌మో హన్‌రె డ్డిని ఆశీర్వదించాలని రాష్ట్రమంతా అభివృద్ధి కావాలంటే జగనన్న తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కుమ్మరవీధిలో డ్రైనేజిలు ఏర్పాటు చేయాలని, రామస్వామి దేవాలయంవీధిలో చెత్త సేకరణ వాహనం రావడం లేదని చెత్త పేరుకపోయి ప్రజలు రోగాల బారినపడు అవకాశం వుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.
తప్పనిసరిగా డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని, చెత్త సేకరణ వాహనాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ స్తంభా లు ఎక్కడై నా దెబ్బతింటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొచ్చి ప్రమాదాలు జరగక ముందే మార్చాలన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమ ంలో సర్పంచు సరోజానాగేనాయక్, ఉపసర్పంచు రాజారెడ్డి, ఎంపిపి ప్రమీ ల, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజ యరెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ ఫకృద్దీన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ బాష, మండల కో ఆప్షన్ సభ్యు లు జబ్బార్, మండల అగ్రి అడ్వై జరీ కమిటీ చైర్మన్ పోతుల రామ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ రఘునాథగుప్తా, మాజీ రాష్ట్ర ఏపి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపిలు నాగ భూషణంరెడ్డి, రామలక్ష్మమ్మ, వైసిపి నాయకులు నరసింహారెడ్డి (సమర), వార్డు సభ్యులు చిట్టా శాంత తులసి కుమార్, రంగారెడ్డి, అతావుల్లా, ఇదయతుల్లా, మిక్చర్ కృష్ణారెడ్డి, సుబాన్ సాబ్, ఓబుళకుమార్, షమీవుల్లా, మండలంలోని సర్పంచులు నరిసిరెడ్డి, వాసు దేవనాయక్, చిన్నగంగప్ప, వినోద్‌కుమార్, సాయికృష్ణ, భాస్కర్‌రెడ్డి, చిన్న పరెడ్డి, భక్తర్, రవీంద్రారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ సచివాలయం ఉద్యోగులు, వాలం టీర్లు పాల్గొన్నారు.

వృద్ధులకు జగనన్న పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

## రాష్ట్రంలోని రైతులకు అండ దండగా జగన్ ప్రభుత్వం
### ప్రతి రైతుకి జగనన్న శాశ్వత భూ హక్కు,,భూ రక్ష పత్రాలు అందిస్తాం - దేశంలో ఎక్కడలేని విధంగా భూ శాశ్వత భూ హక్కు పథకం అమలు - ఎమ్మెల్యే,ఎంపి,ఆర్‌డిఓ

అనంతపురం రూరల్,నవంబర్25ప్రభాతవార్త:
రాష్ట్రంలోని రైతుల భూములను వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రీ సర్వే చేసి వారికి జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పత్రాలు అందించి రైతులకు అండ దండగా నిలవడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,ఎంపి గోరంట్ల మాధవ్,ఆర్‌డిఓ మధుసూదన్ తెలిపా రు. శుక్రవారం అనంత రూరల్ మండలం కామారుపల్లి పంచాయితీ లోని గొల్లపల్లి ఆర్‌బికే సెంటర్‌లో జిల్లా స్థాయి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద రైతులకు భూ హక్కు,భూ రక్ష పత్రాల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ మూలి లక్ష్మి కళ లోకేనాథ్‌రెడ్డి అధ్యక్షతన తహశీల్దార్ శ్రీధరమూర్తి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,ఎంపి గోరంట్ల మాధవ్,ఆర్‌డిఓ మధుసూదన్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి రైతులకు మేలు చేయడం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా వందే ళ్ళ అనంతరం డా.వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద రైతుల భూములు రీ సర్వే నిర్వహించి రాజకీయాలకు, కులాలకు, మతాలకు ,పార్టీలకు అతీతంగా రైతులందరికి శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పత్రాలు అందజేసి రైతులందరికి అండ దండగా నిలవడం జరుగుతుందన్నారు.ఈ హక్కు పత్రాల వలన గ్రామాల్లో ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా పోతుం దన్నారు.రైతులకు జగన్ ప్రభుత్వం ఇంత మేలు చేతుంటే కొంత మంది వారి ఉనికి కాపాడుకోసం రైతు పాదయాత్రాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు.నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణాలకు అనేక జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదే విధంగా నియోజక వర్గంలో 17 వేలు నిర్మించడం జరుగుతుందని మరో 10 వేలు ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.సిఎం ప్రవేశపెట్టిన ప్రతి పథకం దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే పథకాలేన్నారు.ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రజల ఆరోగ్యానికి ఏవిధంగా భద్రతా కల్పించారో ఆదే విధంగా సిఎం జగన్ మోహా న్‌రెడ్డి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా రైతుల బూములకు భద్రత కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో రైతును రాజుగా చూడా లన్నదే సిఎం జగన్ ఆకాంక్ష అన్నారు. రైతులందరికి ప్రభుత్వం ఆసరా గా నిలుస్తోందన్నారు.120 సంవత్సరాల నుంచి దేశంలో ఏ రాష్ట్రంలోను భూముల రీ సర్వే నిర్వహిం చలేదని కేవలం మన రాష్ట్రంలోనే ఈ సర్వే నిర్వహించి రైతుల భూములకు భరోసా కల్పించి భూవివాదాలకు చరమగీతం పాడడం జరుగుతుం దన్నారు.ఆర్‌డిఓ మధు సూదన్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా మన రాష్ట్రంలో రైతుల భూములను రీ సర్వే నిర్వహించి వందేళ్ళ చరిత్రను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తిరగరాయడం జరిగిందన్నారు.ఈ రీ సర్వే ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుం దన్నా రు.ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకురైతులందరు సహాయసహ కారాలు అందించాలన్నారు. అనంత రెవిన్యూ డివిజన్ పరిధిలో గొల్లపల్లి, తోపుదుర్తి, బొమ్మేపర్తి గ్రామాల్లో భూముల రీ సర్వే కార్యక్రమం పూర్తిచేయ డం జరిగిం దన్నారు. అనంతరం రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు , భూ రక్ష పత్రాలను అందజేసి గ్రామంలో సర్వే రాళ్లను పాతారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి వరలక్ష్మి, ఎంపిటిసి వై.రజితరామకృష్ణారెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సుబ్బారెడ్డి,బిసి నాయకులు ధనుంజయ యాదవ్,అధికారులు అంజనేయులు,వెంకట చెన్నయ్య, వేణుగోపాల్ గుప్తా,ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్, ఈఓఆర్‌డి అలివేలమ్మ, ప్రతాప్‌రెడ్డి,ఆర్ఐ విష్ణు,కార్యదర్శిమల్లి కార్జునారెడ్డి, నాయకులు లోక్‌నాథ్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, ఈశ్వరయ్య, చంద్రశేఖర్‌రెడ్డి,శంకర్‌రెడ్డి, మల్‌రెడ్డి, శివారెడ్డి,కృష్ణారెడ్డి, రాముడు,ఎరినా గులు,రోషిరెడ్డి,జనార్దన్‌రెడ్డి,విఆర్‌ఓలు,సచివాలయ ఉద్యోగులు,వలంటర్లీ, ఆర్‌బికే సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రైతులకు భూ శాశ్వత హక్కు పత్రాలు అందజేస్తున్న దృశ్యం

## అందరినీ కలుస్తూ... ఆప్యాయంగా పలుకరిస్తూ...సమస్యలు వింటూ
### గడప, గడపకులో ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త
ఆ పార్టీ, ఈ పార్టీ అనే తారతమ్యం లేకుండా అందరినీ కలుస్తూ, ఆప్యాయంగా పలుకరిస్తూ, ప్రభుత్వ సంక్షేమం వివరిస్తూ, ప్రజల సమస్యలు వింటూ ముందుకు సాగింది ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పర్యటన. శుక్రవారం మండలంలోని పోట్లమర్రి గ్రామంలో గడప, గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎంఎల్‌ఏ ఆంజనేయస్వామి గుడి, మల్లేశ్వరస్వామి, ఎస్సీ కాలీలోని పెద్దమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని వీధులన్ని తిరుగుతూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమం వివరిస్తూ, ఎంత లబ్ధి పొందింది అనే వివరాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన తండ్రినిమించిన పాలనగా సాగుతోందని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు అవసరమైన సంక్షేమం అందించేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నాడని ఎంఎల్‌ఏ ప్రజలకు తెలిపారు.. ఇది ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఏదో రకంగా భ్రష్టుప ట్టించాలని చూస్తున్నాయని ఎంఎల్‌ఏ అన్నారు. అన్ని వర్గాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పాలన సాగుతోందన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. వీధులలో తిరుగుతున్న సమయంలో కొందరు గ్రామస్థులు వారి సమస్యను ఎంఎల్‌ఏకు తెలియజేశారు. గ్రామంలో విద్యుత్ లైన్లు కిందకు వున్నాయని, విద్యుత్ స్థంభాలు మార్చాలని తెలపగా ఏఈ శివయ్యకు సమస్య పరిష్కరించాలన్నారు. రస్తా విషయం తెలపగా తహశీల్దా ర్ యుగేశ్వ రీదేవిని పరిశీలించాలన్నారు. కొందరు ఫించన్లు రాలేదని తెల పగా వాటి కారణాలను అధకా రులతో అడిగి ప్రజలకు వివరించారు. అంతేకాక తాగునీ టి పైపులైను, మురుగునీటి కాలువ, సిమెంటు రోడ్లు వేయించాలని కోరగా వాటిని త్వరలోనే వేయిస్తామన్నారు. ఇంటి స్థలాలు, ఇళ్లమంజూరును అడగగా తహశీల్దార్‌ను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన ఎంఎల్‌ఏను గ్రామస్తులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి స్యూప్రకాష్‌బాబు, ఎంపిపి గుర్రం వనజ, జెడ్పిటిసి కోటి సుధ, ఎంపిటిసి సభ్యులు కోటి నరే ష్, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి లతో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలతో సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

## జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సచివాయాలను ఆకస్మిక తనిఖీ
### - సచివాలయ భవ నిర్మాణ పనులు త్వరితగిని పూర్తి చేయాలి - సచివాయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించి ఆదాయం వచ్చే విధంగా చూడాలి - శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

రొద్దం, నవంబర్ 25 ప్రభాతవార్త)
రొద్దం మండల కేంద్రం అలాగే కోగిర గ్రామ సచివాయలను శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సచివాలయ భవ నిర్మాణపు పనులు పరిశీలించి నాణ్యతగా పనులు చేసి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులు పూర్తి అయిన వెంటనే బిల్లులు సకాలంలో అందజేస్తామని కాం ట్రాక్టులకు తెలిపారు. అలాగే కోరిగ గ్రామ సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిధిలోని గ్రామ ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం క్యాస్ట్, ఇన్‌కం. డేట్‌ఆఫ్ బర్త్, రైతులకు సంబంధించి పట్టాదారు తదితర వాటిని ఆన్‌లైన్ లో నమోదు చేయడం ద్వారా నెలకు రూ. 1.40వేలు ఆదాయం వచ్చినట్లు టెక్నికల్ అసిస్టెంట్ జగన్‌దీష్ కలెక్టర్‌కు తెలియజేశారు. సచివాయాలకు అందించే సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించి మరింత ఆదాయం వచ్చే విధంగా కృషి చేయాలని సచివాలయ అధికారులకు సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. సచివాలయాల భవన నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ గంగాధర్‌ను జిల్లా కలెక్టర బసంత్‌కుమార్ ఆదేశించారు. ఈయన వెంట రొద్దం తహశీల్దార్ అనంతచారి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఎంపిపి చం ద్రశేఖర్, కోగిర సర్పంచ్ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది ఉన్నారు.

సచివాలయాల్లో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

## మధ్యాహ్న భోజనం వికటించి 25 మంది విద్యార్థులకు అస్వస్థత
### - ఏజన్సీ నిర్వహకుల నిర్లక్ష్యంతోనే విద్యార్థులకు అస్వస్థత - బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

కదిరి, నవంబర్ 25, ప్రభాతవార్త : కదిరి మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని 25 మంది విద్యార్థులు అస వ్వస్థకు గురుయ్యారు. శుక్రవారం పాఠశాలకు 122 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిన్నారు. వీరిలో 25 మంది విద్యార్థిని విద్యార్థులు భోజనం తిన్న వెంటనే వాంతులు, కడుపునొప్పితో ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఉపాధ్యా యులు విద్యార్థులను కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుప త్రికి తరలించారు. విద్యార్థులను స్థానిక అడిషనల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఐనొద్దీన్ పరీక్షించి మెరుగైన వైద్యసేవలు అందించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహ కులు పాఠశాలలోనే వంట చేయాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యంతో బాధ్యాతా రాహిత్యంతో ఇంటి వద్ద వంట చేసుకుని పాఠశాలకు వచ్చి విద్యా ర్థులకు భోజనాన్ని వడ్డిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఇప్పటికే పలుమార్లు నాణ్యమైన భోజనం వడ్డించలేదని ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం విద్యా ర్థులు చికిత్స పొందు తున్న విషయం తెలుసుకున్న తల్లిదం డ్రులు ఆసు పత్రికి చేరుకుని ఆందోళ వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకంపై నిర్లక్ష్యం వహించిన అధికారులు, ఏజన్సీ నిర్వహకులపై చర్యలు తీసుకుని విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలు

వివరాలు తెలుసుకుంటున్న మున్సిపల్ కమీషనర్, వైసిపి నాయకులు పరికి సాదిక్

**విద్యార్థులను పరామర్శించి మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నిసాసాదిక్...** మధ్యాహ్న భోజనం వికటించి అస్వస్థకు గురై వైద్యసేవలు పొందుతున్న విద్యార్థులను మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీము న్నిసాసాదిక్, మున్సిపల్ కమీషన్ శ్రీహరి బాబులు పరామర్శించారు. జరిగిన సంఘటనపై మండల విద్యాధికారి ఉపాధ్యాయులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ కమీషన్‌ను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.

## జాతీయస్థాయి యోగా పోటీలకు గుత్తి విద్యార్థి ఎంపిక

గుత్తి, నవంబర్ 25 ప్రభాతవార్త
జాతీయస్థాయిలో జరగనున్న యోగా పోటీలకు గుత్తికి చెందిన సాయిరెడ్డి ఎంపికైనట్లు అనంతపురం జిల్లా యోగా సంఘం అధ్య క్షురాలు లక్ష్మీదేవి తెలి పారు. మాజీ సైనిక ఉద్యోగి గోపినా థ్‌రెడ్డి, హేమలతల కుమారుడు అయిన సాయిరెడ్డి ఆర్‌కె యోగా సెంటర్‌లో శిక్షణ పొందుతూ ఇటీవల అనకాపల్లి చోడవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్యపతకాని న్న సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడన్నారు. ఇతను వచ్చే నెల డిసెం బర్ 26 నుండి పుదిచ్చేరిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఇతని ఎంపిక పట్ల శిక్షకుడు రామకృష్ణ, ఎయిర్‌ఫోర్స్ రిటైర్డ్ ఉద్యోగి కృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి

## తాడిపత్రి పట్టణంలో తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం
### - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

పెన్నానదిలో బోరు వేయించిన జె.సి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలో తాగునీటి ఎద్దడి శాశ్వత పరిష్కారానికి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి చర్యలు చేపట్టారు. గండికోట రిజర్వాయర్ నుండి వచ్చే నీటిపైపులైన్ తరుచూ మరమ్మతులకు గురవుతుండడంతో పట్టణ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుండడుతున్నారు. దీంతో స్పందించిన జె.సి ప్రభాకర్‌రెడ్డి సొంత డబ్బులతో పట్టణ సమీపంలోని పెన్నానదిలో బోర్లు వేయించి తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపారు. తాగునీటి సమస్య పరిష్కారం అవడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చలమారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త
పట్టణానికి చెందిన చలమారెడ్డి కుమార్తె రోడ్డు ప్రమాదంలో గత వారం రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం పట్టణంలోని సంజీవనగర్ రెండవ రోడ్డులో నివాసం వుంటున్న చలమారెడ్డి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

## వైసిపి నేతల కను సన్నల్లోనే కర్నాటక కల్తీ డీజల్ దందా

( మొదటి పేజీ తరువాయి ) నుంచి డిజల్ తరలించి, రికార్డుల కోసం సదరు బంకు పేరు వాడుకున్నట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దగ్గర పనిచేసే గుంతకల్లుకు చెందిన ఒక వ్యక్తి ఈ అ క్రమదందా నడుపుతున్నట్లు కాలవ ఆరోపించారు. కర్నాటక నుంచి డిజల్ తెచ్చే వాహనానికి కాపలాగా వెళ్లేందుకు సదరు వ్యక్తికి ప్రభుత్వ విప్ ఒక బొలెరో వాహనాన్ని కూడా సమకూర్చారని పలు ఆరోపణలు చేశారు. కర్నాటక నుంచి తెచ్చే డిజల్‌లో కొంత పరిమాణంలో వయో డిజల్ కలుపుతున్నట్లు కూడగా ఆరోపించారు. లీటరు బయోడిజల్ రూ. 70కి కొని రూ. 97 కు అమ్ముతున్నట్లు తెలుస్తోందన్నారు. మొత్తం మీద ఒక్కో లీటరు డిజల్ మీద రూ. 38 మిగులుతున్నట్లు అందులో సింహభాగం ఎమ్మెల్యే కాపు నకు చేరుతున్నట్లు సమాచారం అందుతోందని ఆరోపించారు. రాయ దుర్గం ఎమ్మెల్యేతో పాటు రాయలసీమలోని పలువురు వైసిపి ప్రజా ప్రతినిధులకు, ముఖ్య నాయకులకు డిజల్ దందా కోట్లు కురిపించే అక్రమ అదాయ వనరుగా మారిందని విమర్శించారు.
మోసం ఇంత పచ్చిగా కళ్లకు కట్టినట్లు జరుగుతుంటే అధికారులు ఎందుకు స్టాక్ రిజిస్టర్లు, బ్యాంకు ఖాతాలను తనిఖీ చేయడం లేదని ప్రశ్నించారు. ఇంత చిన్న పెట్రోల్ బంక్‌లో ఎన్ని వేల లీటర్ల డిజల్ ఆన్‌లోడ్ అయింది. ఇక్కడ నుంచి ఎన్ని వేల లీటర్లుట్యాంకర్ల ద్వారా వేరే ప్రాంతాలకు సరఫరా అయిందో స ్పష్టంగా అర్థమవుతోందన్నారు. కింద నుంచి పై స్థాయి వరకు అర్టిసి, పన్నుల అధికారులతో పాటు రాజకీ య నాయకుల ప్రమేయం ఉన్నందువల్లే ఈ అక్రమ దందా అడ్డు అదుపు లేకుండా సాగుతోందన్నారు. కల్లుదేవనహళ్లిలో ఉన్నది హెచ్‌పిసిఎల్ డిజల్ బంకు కాగా రాయదుర్గం ఆర్టిసి డిపోలో ఉన్నది ఐ.ఓ.సి.ఎల్ స్టాక్ పాయింట్ అన్నారు. ఒక కంపెనీకి చెందిన డీజల్‌ను మరో కంపెనీ స్టాక్ పాయింట్‌లోకి ఎలా తరలిస్తారని కాలవ సూటిగా ప్రశ్నించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు అందరి కను సన్నల్లోనే లక్షలాది లీటర్ల డిజల్ అక్రమంగా ఆంధ్రప్రదేశ్‌కి సరఫరా చేసి, కోట్లాది రూపాయలు దోచుకుం టున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా కాపు రామచంద్రారెడ్డిని విప్ పదవి నుంచి తొలగించి , స్వచ్ఛందగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి ముఖ్య మంత్రి జగన్ తన చిత్త శుద్దిని చాటుకోవలని కాలవ శ్రీనివాసులు డిమావండ్ చేశారు. ఆర్థిక మంత్రి గుగ్గన రాజేం ద్రనాథ్‌రెడ్డి అక్రమ డిజల్ రవాణా దందాపైసమగ్ర విచారణ జరిపించి, ప్రతి నెలా ప్రభుత్వానికి రూ. 30 నుంచి 40 కోట్ల మేర పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్న దొంగలు ఎవరో తేల్చాని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరామిరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కేశవరె డ్డి, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు వెంకటేసులు, కొత్తపల్లి మల్లికా ర్జున, తిమ్మరాజు, కొత్తపల్లి మహేంద్ర, ఉప్పర హాల్ నాగరాజు, వన్నూర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్‌ల సందర్శన

( మొదటి పేజీ తరువాయి ) కోసం ఈఆర్ఓ ఉంటారని, 1959 ముసాయిదా ఎన్నికల జాబితాలో కొత్తగా పేర్లు చేర్చడానికి ఇప్పటికే చేర్చిన పేర్లలో అభ్యంతరాలు ఉంటే వాటిని పరిష్కరిస్తామని, తప్పులు లేని ఓటరు జాబితా అనర్హత కలిగిన కొత్త ఓటర్లు శాశ్వితంగా బదిలీ అయిన ఓటర్లు డూప్లికేక్ ఓటర్లను ఎన్నికల కమీసన్ చట్టం ప్రకారం తొలగించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి బిఎల్ఓ సంబంధిత తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్ల ఓటర్ల సవరణ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక శ్రద్ద పెట్టి తప్పులు లేకుండా ఓటర్ల జాబి తా సవరణ సిద్ధం చేస్తున్నామని, నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ వివిద స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి వేగవంతం చేయుచు న్నామ న్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 13,36,178 మంది ఓటర్లు ఉన్నా రని, అందులో పురుష ఓటర్లు 6,70,560 కాగా, మహిళా ఓటర్లు 6,65, 555 మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రతినిధి భాస్కర్ నాయక్, సిపిఐ ప్రతినిది వేమయ్య, సిపిఎం ఇంతియాజ్, వైఎస్ఆర్ సిపి ప్రతినిధి తిప్పన్న, జనసేన ప్రతినిధి శ్రీనివాసులు, టిడిపి ప్రతినిధి విజయ్ కుమార్, కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర, ధర్మవరం ఆర్‌డిఓ తిప్పేనాయక్, మడకశిర చిన్నన్న, సంబంధిత తహశీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు పొంచివున్న ముప్పు..!

( మొదటి పేజీ తరువాయి ) రూపాయలు పెట్టుబడిపెట్టి పంటను సాగు చేస్తున్నామని ట్యాంకు లీకేజీ నీటి కారణంగా నేడు పెట్టుబడులు, దిగుబడులు కోల్పోవాల్సి వస్తోందని బాధిత రైతులు వాపోయారు. ఏదైనా జరుగరానిది జరిగి ట్యాంకు తెగిపోతే కోట్ల లీటర్ల నీరు పంట పొలాలను ముంచెత్తి భారీ ఆస్తినష్టం జరుగడంతోపాటు ఆ సమయంలో అక్కడున్న రైతులు, కూలీలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉన్నాయని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.
**ట్యాంకు నెర్రలకు వంక ఇసుకతో మరమ్మతులు :** ఇదిలా ఉండగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకు గట్ల చీలికలకు కనీవినీ ఎరుగని రీతిలో కేవలం వంక ఇసుకతో మరమ్మతులు జరుగుతుండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సీపీడబ్ల్యూ స్కీమ్ సబ్ కాంట్రాక్టర్ కనీసం ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకుండానే స్కీమ్ కార్మికులతో అక్కడి ఫిల్టర్ బెడ్లవద్ద పడివున్న వంక ఇసుకను తెప్పించి నెర్రల మధ్యలో వేయిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. ట్యాంకులో నేడు పూర్తి సామర్థ్యంతో నీరు నిల్వ ఉండి రోజు రోజుకు నెర్రలు అధికమవుతుంటే గట్లు తెగిపోకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టకుండా అక్కడ పడివున్న ఇసుకతో రంధ్రాలు మూయించడం ఏమిటని ఇది ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం తూతూమంత్రంగా జరుగుతున్న మరమ్మతు పనులు లక్షలాది రూపాయలు బిల్లులు పెట్టుకొని తీసుకోవడానికి తప్ప ట్యాంకు భద్రతకు ఎలాంటి ప్రయోజనం చేకూరవని విమర్శలున్నాయి.
**ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఏమన్నారంటే :** ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ కొన్నేళ్ల తరువాత ట్యాంకును నింపడం ద్వారా నెర్రలు ఇప్పుడే మొదలయ్యాయని అవి పెరిగితే చర్యలు తగిన తీసుకుంటామన్నారు. ప్రస్తుతం వచ్చిన నెర్రల మధ్యలో ఇసుక సున్నం కలపి నింపాలని కాంట్రాక్టర్‌కు సూచించామన్నారు. కేవలం వంక ఇసుకను నెర్రల మధ్యలో అధికారుల పర్యవేక్షణ లేకుండా నింపుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లగా ఆ విషయం తనకు తెలియదని ఏఈను అక్కడికి పంపుతానని చెప్పారు. ట్యాంకు నిండుగా ఉండటంవల్ల ఇప్పుడేమీ చేయలేమని స్పష్టం చేశారు.